పది పరీక్షలు.. ప్రత్యేక తరగతులు

- పదో తరగతి విద్యార్థులపై ఉపాధ్యాయుల ప్రత్యేక దృష్టి
- ఉత్తమ ఫలితాలు సాధించేలా తర్ఫీదు



అనపర్తి జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రత్యేక తరగతి నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు

అనపర్తి: పదోతరగతి పబ్లిక్ పరీక్షలకు మరో 20 రోజులు మాత్రమే గడువు మిగిలుంది. దీంతో పదోత రగతి పరీక్ష రాయనున్న విద్యార్థులతో పాటు తల్లితం డ్రులు, ఉపాధ్యాయులకూ ఇది పరీక్ష సమయమే. ఈ క్రమంలో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా విద్యా ర్థులను ముందుకు నడిపించేందుకు విద్యాశాఖ అధి కారులు శ్రమిస్తున్నారు. గతేడాది మాదిరిగానే ఈ ఏడాదీ శత శాతం మార్కులు సాధించేందుకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కృషి చేస్తూ విద్యా ర్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని సూచిస్తూ విద్యార్థులకు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నారు.

ప్రైవేటుకు దీటుగా..

ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశా లలు కూడా నూరు శాతం ఉత్తీర్ణత సాధిస్తున్నాయి. దీనికి విద్యాధికారులు, ఉపాధ్యాయులు ప్రత్యేక దృ ష్టిసారిస్తున్నారు. దీంతో ప్రైవేటు పాఠశాలలకు తాము ఏ మాత్రం తీసిపోమని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి నిరూ పిస్తున్నారు. ఈ విద్యా సంవత్సరం ఉత్తమ ఫలి తాలు సాధించే లక్ష్యంతో ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. నియోజకవర్గ పరి ధిలోని బిక్కవోలు, పెదపూడి, రంగంపేట, అనపర్తి మండలాల పరిధిలో ఈ విద్యా సంవత్సరంలో మొత్తంగా 2,842 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షకు హాజరుకానున్నారు. ఈ క్రమంలో విద్యార్థు లకు పరీక్షలపై ఉపాధ్యాయులు అవగాహన కల్పించ డంతో పాటు తర్ఫీదునిస్తున్నారు. దీంట్లో భాగంగా ప్రతి సబ్జెక్టుపై పట్టు సాధించేందుకు ప్రణాళికబద్ధం గా ఎలా చదవాలి, ఒత్తిడికి దూరంగా ఆత్మవిశ్వాసం తో పరీక్షలు ఏ విధంగా రాయాలి తదితర అంశాలపై విద్యార్థులకు సూచిస్తున్నారు. దీనికి గాను ప్రత్యేక తరగతులు నిర్వహించి పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేస్తున్నారు. విద్యార్థుల సందేహాలను ఎప్ప టికప్పుడు నివృత్తి చేస్తున్నారు. అదేవిధంగా వెనుక బడిన విద్యార్థులపై మరింత శ్రద్ధ తీసుకుని చదివిస్తు న్నారు. ప్రీ పబ్లిక్ పరీక్షల్లో వచ్చే ఫలితాలు ఆధారం గా ఆయా విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థులను మరింత మెరుగుపరిచేందుకు కృషి చేస్తామని ఉపాధ్యాయులు చెబుతున్నారు.

అనపర్తి నియోజకవర్గంలో పదో తరగతి పరీక్ష రాయనున్న విద్యార్థుల వివరాలు

మండలం	విద్యార్థులు
అనపర్తి	849
బిక్కవోలు	609
రంగంపేట	606
పెదపూడి	778
మొత్తం	2,842

రోజువారీ ప్రణాళిక అమలు



జిల్లా విద్యాశాఖ ఇచ్చిన రోజువారీ ప్రణాళికను అమలు చేస్తున్నాం. సమ్మెటివ్ పరీక్షల్లో వచ్చిన మార్కుల ఆధారం గా వెనుకబడిన విద్యార్థులను గుర్తించాం. నూరు శాతం ఫలితాల సాధనకు తగిన ప్రణాళికను అమలు చేస్తున్నాం.

– పులగం వెంకటరెడ్డి, హెచ్ఎం, జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల, అనపర్తి

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి



ప్రతీ విద్యార్థి మంచి మార్కులు సాధించేలా చర్యలు తీసు కుంటున్నాం. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం. దీంట్లో భాగంగా రోజూ సాయంత్రం ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేసి చదివిస్తున్నాం.

– కొట్టు సత్యనారాయణ, మ్యాథ్స్ టీచర్, జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల, అనపర్తి

సూర్యదేవుడికి పుష్పయాగం



ప్రత్యేక అలంకరణలో సూర్యనారాయణమూర్తి స్వామి వారు

పెదపూడి: మండలంలోని జి.మామిడాడలో ప్రసిద్ధి చెందిన సూర్యనారాయణమూర్తి కల్యాణ ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి చివరి రోజు స్వామివారికి పుష్ప యాగం నిర్వహించారు. అద్దాల శయన మం దిరంలో ఉయ్యాల సేవలతో స్వామివారి పుష్పయాగం అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకుడు రేజేటి వెంకట నరసింహాచార్యులు ఆధ్వర్యంలో వేదపండి తుల మంత్రోచ్ఛారణల నడుమ స్వామివా రికి ప్రత్యేక పూజలు, అలంకరణ చేశారు. పుష్పయాగంలో ఆలయ ఈఓ మోర్త మురళీ వీరభద్రరావు, ఆలయ వంశపారంపర్య ధర్మ కర్త ట్రస్ట్ బోర్డు చైర్మన్ కొవ్వూరి శ్రీనివాస బాలకృష్ణారెడ్డి, ఉత్సవ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

రికార్డులు సక్రమంగా నిర్వహించాలి



రికార్డులు పరిశీలిస్తున్న ఎంఈఓ వెంకటేశ్వరరావు

పెదపూడి: ప్రైవేటు పాఠశాలల్లో రికార్డులు సక్ర మంగా నిర్వహించాలని ఎంఈఓ–1 వెంకటేశ్వ రరావు అన్నారు. కరకుదురు విజ్ఞాన స్కూల్‌లో వార్షిక తనిఖీల్లో భాగంగా రికార్డులు పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి విద్యా సామర్థ్యాన్ని తెలుసుకున్నారు. ఆయన వెంట ఎంఈఓ–2 సత్యనారాయణ, నిర్వాహకులు శివరామ్, పలువురు ఉపాధ్యాయులు ఉన్నారు.

కనకదుర్గమ్మ వార్షిక తీర్థ మహోత్సవం



ప్రత్యేక అలంకరణలో శ్రీదేవి కనకదుర్గమ్మ

రంగంపేట: చంద్రేడులో కొలువై యున్న శ్రీదేవి కనకదుర్గ అమ్మవారి వార్షిక తీర్థ మహోత్సవం సోమవారం రాత్రి వైభవంగా నిర్వ హించారు. ఈ సం దర్భంగా ఆలయాన్ని పూలు దండలు, విద్యుత్ దీపాలతో సర్వాం గ సుందరంగా అలంకరించారు. అర్చకులు అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లిం చుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. రాత్రి ఆలయం వద్ద నిర్వహించిన సాంస్కృతిక కార్య క్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

ఘనంగా వీరభద్రుడి సంబరం



బలభద్రపురంలో వీరభద్రుడికి పూజలు చేస్తున్న భక్తులు

బిక్కవోలు: మండలంలోని బలభద్రపురం గ్రామంలో వీరభద్రుడి సంబరం సోమవారం ఘనంగా నిర్వహించారు. గోదావరి కాలువలో స్వామివారి స్నాన ఘట్టాన్ని పూర్తి చేశారు. అనం తరం గ్రామంలో స్వామి వారిని ఊరేగించి గీతా మందిరం వద్ద సమీపంలోని జమ్మి చెట్టు వద్ద పూజలు చేశారు. మేడపాటి సత్యనారాయణరెడ్డి, వరలక్ష్మి దంపతులు, గొలుగూరి గంగారెడ్డి, సాయి నాగిణి దంపతులు కర్తలుగా వ్యవహరిం చారు. అనంతరం అన్నసమారాధన నిర్వహిం చారు. పూజల్లో గొలుగూరి రామారెడ్డి, గొలుగూరి నాగిరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు సత్తి హరి ప్రసాద్‌రెడ్డి, గొలుగూరి భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

29 నుంచి అలంకరణ చేపల పెంపకంపై శిక్షణ

రాజానగరం: అల్లూరి సీతారామరాజు జిల్లా పం దిరి మామిడిలోని కృషి విజ్ఞాన కేంద్రం (కేవీ కే)లో ఈ నెల 29 నుంచి మార్చి 4 వరకూ అలం కరణ చేపల ఉత్పత్తిలో పాటించాల్సిన యాజ మాన్య పద్ధతులపై శిక్షణ జరగనుంది. ఆసక్తి కల యువకులు ఈనెల 29లోగా తమ పేర్లను నమోదు చేయించుకోవాలని మత్స్యశాఖాధికారి కె.వీరాంజనేయులు కోరారు. వివరాలకు 95533 64265 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ సాధనే ధ్యేయం

మధురపూడి: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కం పూడి రాజాకు అత్యధిక మెజారిటీ సాధనే ధ్యేయంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని కోరు కొండ జెడ్పీటీసీ కర్రి నాగేశ్వరరావు అన్నారు. కోరుకొండ మండలం బూరుగుపూడిలో సోమవారం బూత్ స్థాయి శ్రేణులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గత ఎన్ని కల్లో అలుపెరగని సైనికుల్లా పోరాడిన శ్రేణులు, అదే స్ఫూర్తిని కొనసాగించాలన్నారు. ఏఎంసీ చైర్మన్ నక్కా రాంబాబు మాట్లాడుతూ ప్రతి పక్షాల కుట్రలను కార్యకర్తలు ఛేదించాలన్నారు. ఇది ధర్మానికి, అధర్మానికి మధ్య జరుగుతున్న యుద్ధం అన్నారు. నియోజకవర్గంలో రూ.1,158 కోట్లతో జరిగిన అభివృద్ధిని ప్రజలకు చూపాల న్నారన్నారు. సమావేశంలో పార్టీ మండల కన్వీ నర్ అడపా కనకరాజు, వ్యవసాయ సలహామం డలి జిల్లా సభ్యుడు కంటే వినయ్ తేజ, పీఏసీఎస్ చైర్ పర్సన్ బుడ్డిగ సత్తిబాబు, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు మేకా రాజు పాల్గొన్నారు.

దంత వైద్యశిబిరం

రాజమహేంద్రవరం సిటీ: సెంట్రల్ జైలులో సోమవారం మెగా దంత వైద్యశిబిరం నిర్వ హించారు. ఈ సందర్భంగా 256 మంది ఖైదీ లకు దంత పరీక్షలు జరిపారు. కాకినాడ ఐడీఏ అధ్యక్షుడు డాక్టర్ నాగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ శిబిరంలో రూ.25 వేలు విలు వైన మందులు, బ్రష్‌లు, పేస్టులు, మౌత్ వాష్‌లు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో కారాగార వైద్య నిపుణులు కోమలి, రాజేశ్వరి, ఉపాధ్యక్షుడు వెంకటపతి, రాష్ట్ర ఐడీఏసీడీహెచ్ కన్వీనర్ అద్దాల సత్యనారాయణ, కాకినాడ ఐడీఏడి సభ్యులు వైద్యసేవలు అందించారు.

బాడీ బిల్డింగ్ పోటీల్లో ద్వితీయ స్థానం



బాడీ బిల్డింగ్ పోటీల్లో సత్తా చాటిన సత్యనారాయణస్వామి

రంగంపేట: బాడీ బిల్డింగ్‌లో తమ విద్యార్థి సత్యనా రాయణస్వామి సత్తా చాటి ద్వితీయ స్థానం సాధిం చాడని రంగంపేట భీమా కొరగావ్ జిమ్ కోచ్ పవన్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లా డుతూ ఆదివారం రాత్రి విశాఖపట్టణం ఓల్డ్ ఐటీఐ వద్ద జరిగిన మిస్టర్ ఆంధ్రా ఓపెన్ చాలెంజ్ జోనల్ బాడీ బిల్డింగ్–2024 పోటీల్లో జిల్లా తరఫున రంగం పేట జిమ్ నుంచి పాల్గొన్న తమ విద్యార్థి హనుమంతు సత్యనారాయణస్వామి 60 కేజీల విభాగంలో ద్వితీయ స్థానం సాధించాడన్నారు. ఈ పోటీల్లో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్ట ణం, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి 100 మంది బాడీ బిల్డర్లు పాల్గొన్నారని చెప్పారు. ఈ సందర్భంగా సత్యనారాయణ స్వామిని సర్పంచ్ బలిరెడ్డి లక్ష్మి, ఉప సర్పంచ్ బలిరెడ్డి దుర్గారావు, ఉమ్మడి తూర్పుగో దావరి జిల్లా బాడీ బిల్డింగ్ జాయింట్ సెక్రటరీ కన్నాబ త్తుల రామమో హన్ తదితరులు అభినందించారు.

అనపర్తి రైల్వే స్టేషన్‌కు మహర్దశ

- ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి
- రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులకు శ్రీకారం



రైల్వే స్టేషన్‌లో ఎక్స్‌ప్రెస్ రైళ్ల హాల్టు కోరుతూ రైల్వే అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి

అనపర్తి: రైల్వే స్టేషన్ల ఆధునీకరణ, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలను కల్పించటంపై దృష్టి సారిం చిన కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అమృత్ భారత్ స్టేషన్ పథకానికి ఎంపికైన అనపర్తి రైల్వే స్టేషన్‌కు మహర్దశ చేకూరనుందని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. అమృత్ భారత్ పథకంలో భాగంగా దేశవ్యాప్తంగా వివిధ రైల్వే స్టేషన్‌ల అభివృద్ధి పనులను ప్రధాని మోదీ వర్చువల్ విధానంలో ప్రారంభించారు. అమృత్ భారత్ పథకం రెండో దశలో అనపర్తి రైల్వేస్టేషన్ ఎంపిక కావడంతో రైల్వే స్టేషన్ అభివృద్ధి పనుల శంకుస్థాపనకు సంబంధించి సోమవారం రైల్వే స్టేషన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ అనపర్తి, పరిసర గ్రామాలకు చెందిన వేలాది మంది నిత్యం అనపర్తి రైల్వే స్టేషన్ ద్వారా ప్రయాణాలు సాగిస్తుంటారని, ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా అనపర్తి రైల్వే స్టేషన్ అభివృద్ధి జరగలేదన్నారు. అయితే వైఎ స్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక రాజమహేంద్ర వరం ఎంపీ మార్గాని భరత్‌రామ్ కృషితో కేంద్ర ప్రభుత్వం రైల్వే స్టేషన్ల ఆధునీకరణకు అమలు చేస్తున్న అమృత్ భారత్ పథకం సెంకడ్ ఫేజ్‌కు అన పర్తి రైల్వే స్టేషన్ ఎంపికైందన్నారు. ఈ పథకం ద్వారా మంజూరైన రూ.30.95 కోట్ల నిధులతో అన్ని హంగులతో సర్వాంగ సుందరంగా రైల్వే స్టేషన్ రూపుదిద్దుకోనుందని చెప్పారు. ముఖ్యంగా ఫ్లాట్‌ఫాంల అభివృద్ధి, వెయిటింగ్ హాల్, రెండో ఫుట్‌ఓవర్ బ్రిడ్జి, లిఫ్ట్ సదుపాయం తదితర మెరుగైన వసతులు వస్తాయన్నారు. ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా అనపర్తి రైల్వే స్టేషన్‌లో మరికొన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్ల నిలుపుదలకు రైల్వే అధి కారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఉత్తర కేబిన్ వద్ద మూసివేసిన రైల్వే గేటు స్థానంలో ఆర్‌యూబీ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ రైల్వే ఉన్నతాధికారులకు వినతిపత్రం అందజేశారు. అనంతరం రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారు. కార్యక్రమం లో భాగంగా వికసిత్ భారత్, వికసిత్ రైల్వే స్టేషన్ అనే అంశంపై విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వ హించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సత్తి గీతావరలక్ష్మి, ఎం పీపీ అంసూరి సూర్యనారాయణ, సర్పంచ్ వారా కుమారి, ఏఎంసీ చైర్మన్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి, రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎంఎస్‌కే రాజు, విజయ వాడ రైల్వే డివిజన్ అసిస్టెంట్ కమర్షియల్ మేనేజర్ వి.రవివర్మ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో బీసీలకు తగిన గుర్తింపు



డాక్టర్ గూడూరి శ్రీనివాస్, ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డిలను గజమాలతో సత్కరిస్తున్న ఆర్ఎస్‌పేట గ్రామస్తులు

బిక్కవోలు: వైఎస్సార్ సీపీలో బీసీలకు తగిన గుర్తిం పు లభిస్తోందని రాజమహేంద్రవరం పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ అన్నారు. ఆది వారం రాత్రి ఆర్ఎస్‌పేటలో శెట్టిబలిజ గౌడ ఆతీ్మయ సదస్సుకు డాక్టర్ గూడూరి శ్రీనివాస్, ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ రాజమ హేంద్రవరం పార్లమెంట్ బాధ్యతలను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తనకు కేటాయించార న్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ పథ కాలు అమలు చేస్తోందన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎ స్సార్ సీపీ విజయానికి కృషి చేయాలని పిలుపుని చ్చారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనా రాయణరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథ కాల వల్ల నిరుపేదల జీవితాల్లో వెలుగులు నిండు తున్నాయన్నారు. కుల, మత, రాజకీయాలకు అతీ తంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను ఇంటి ముంగిటకే అందజేస్తున్న ఘనత ముఖ్యమం త్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. అనంతరం డాక్టర్ గూడూరి శ్రీనివాస్, ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డిలను గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి, సర్పంచ్ యమాన దుర్గా భవాని, మాజీ సర్పంచ్ యామన దుర్గారావు, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ప్రచార కమిటీ చైర్మన్ రొంగల అప్పాజీ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పోతుల ప్రసాద్‌రెడ్డి, కడలి వెంకటేశ్వరరావు, వైఎస్ ఎంపీపీ పెంకే మంగయ్యమ్మ, కొమరిపాలెం సర్పంచ్ వాసంశెట్టి రవికుమార్, గువ్వల సత్తి రెడ్డి, బాదిరెడ్డి భీమన్న తదితరులు పాల్గొన్నారు.

29న నరసన్న కల్యాణోత్సవాల కమిటీ సమావేశం

మధురపూడి: శ్రీలక్ష్మీ నరసింహస్వామి కల్యాణోత్స వాల సమన్వయ కమిటీ సమావేశాన్ని ఈనెల 29న దేవస్థానంలో నిర్వహించనున్నారు. ఈ మేరకు స్వామివారి దత్తత దేవస్థానమైన అన్నవరం వీర వెంకట సత్యనారాయణస్వామి ఆలయ కార్యనిర్వ హణాధికారి కె.రామచంద్ర మోహన్ సోమవారం ప్రకటన విడుదల చేశారు. మార్చి 19 నుంచి 25 వరకూ నరసింహస్వామి కల్యాణోత్సవాలు జరుగు తాయన్నారు. ఆ ఏర్పాట్లు, నిర్వహణకు తీసుకోవా ల్సిన జాగ్రత్తలు తదితర విషయాలపై చర్చించేం దుకు ఈ నెల 29వ తేదీ మధ్యాహ్నం 3.30 గంట లకు స్వామివారి దేవస్థానం కల్యాణ మండపంలో సమావేశం నిర్వహించనున్నట్టు తెలిపారు. రాజమ హేంద్రవరం ఆర్డీఓ చైత్రవర్షిణి ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జక్కంపూడి రాజా హాజరవుతారన్నారు. ప్రభుత్వాధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొనాలని కోరారు.

వైభవంగా ఆలయ శిఖర ప్రతిష్ఠ



రాజరాజేశ్వరి ఆలయంపై శిఖరాన్ని ప్రతిష్ఠిస్తున్న భక్తులు



మాట్లాడుతున్న జక్కంపూడి విజయలక్ష్మి

రాజానగరం: గ్రామంలోని రాజలింగేశ్వరస్వామి, రాజగోపాలస్వామివార్ల ప్రాంగణంలోని రాజరాజే శ్వరీదేవి ఆలయ పునర్నిర్మాణాంతరం చేపట్టిన శిఖర ప్రతిష్ఠోత్సవం సోమవారం అత్యంత వైభవం గా జరిగింది. కుందుల బలరామకృష్ణ ఆర్థిక సహకా రంతో జరిగిన ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పీఏసీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సుమారు రూ.25 లక్ష లతో ఆలయ పునర్నిర్మాణం, శిఖర ప్రతిష్ఠ కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా వేద పం డితుల ఆధ్వర్యంలో రెండు రోజులు మండపారాధ నలు, హోమాలు నిర్వహించారు.

పర్యావరణ రక్షణకు మొక్కలు నాటాలి



మొక్క నాటుతున్న సంస్థ సభ్యులు

రాజానగరం: యాంత్రిక జీవన విధానంలో పెరిగిపో యిన కాలుష్యాన్ని నివారించేందుకు, మనల్ని కాపా డుకునేందుకు ప్రతి ఒక్కరూ మొక్కల నాటడం ఎం తో అవసరమని దివాన్ చెరువుకు చెందిన ప్రముఖ వైద్యుడు కంభంపాటి వీర వెంకట రామసుబ్ర హ్మణ్యం (రాంబాబు) అన్నారు. దివాన్ చెరువులోని సేవా ఉగాది అనే స్వచ్ఛంద సేవా సంస్థ 9వ వార్షికోత్సవం సందర్భంగా 'మొక్కలను నాటండి – ఆరోగ్యం పొందండి' పేరిట చేపట్టిన కార్యక్రమానికి సోమవారం శ్రీకారం చుట్టారు. దివాన్ చెరువు నుంచి శ్రీరామపురం వెళ్లే ప్రధాన రోడ్‌కు ఇరువైపులా బొ గడ, మామిడి, మున్నగు రకాల మొక్కలను నాటారు. వాటికి చేర్చి ఉన్న వివిధ రకాల వ్యాపారులనే వాటి సంరక్షకులుగా ఉండాలని కోరారు. ఈ విధంగా నాటి మొక్కలను కాపాడుకుంటే అవి మనకు స్వచ్ఛమైన ఆక్సిజన్‌ను అందిస్తాయన్నారు. మొదటి విడతగా 33 మొక్కలను నాటామని, ఈ కార్యక్రమాన్ని దాతల సహకారంతో మరింత ముందుకు తీసుకువెళతామ న్నారు. కార్యక్రమంలో నన్నయ వర్సిటీ తెలుగు అధ్యాపకుడు డాక్టర్ తలారి వాసు, పంచాయతీ కార్యదర్శి కిరణ్ కుమార్, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధి గ్రంధి నానబ్బులు పాల్గొన్నారు.

ఇనుగంటివారిపేటలో దంత వైద్య శిబిరం



శిబిరంలో వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్లు

సీతానగరం: ఇనుగంటివారిపేటలోని శ్రీషిర్డీ సాయిబాబా మందిరం 16వ వార్షికోత్సవం సంద ర్భంగా సోమవారం నిర్వహించిన దంత శిబిరంలో 53 మందికి వైద్య సేవలు అందించారు. గ్రామం లోని ద్వారకామాయి ఫంక్షన్ హాల్లో లయన్స్ క్లబ్ ఆఫ్ రాజమండ్రి సెంటెన్నియల్ పవర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం విజయ సూపర్ స్పెషాలిటీ డెంటల్ హాస్పటల్ డాక్టర్ యు.వెంకటరాజు చౌదరి, డాక్టర్ జయప్ర కాష్ వైద్యసేవలు అందించారు. కార్యక్రమంలో శ్రీసాయి సేవాసమితి ఇనుగంటివారిపేట చారిట బుల్ ట్రస్ట్ చైర్మన్ లక్ష్మి, వైస్ చైర్మన్ సత్యం మోహ నరావు, గౌరవ సలహాదారుడు, సర్పంచ్ సత్యం రాంపండు, సభ్యులు పాల్గొన్నారు

నేడు కంటి వైద్యశిబిరం

ఇనుగంటివారిపేట శ్రీద్వారకామాయి ఫంక్షన్ హాల్‌లో మంగళవారం కంటి వైద్యశిబిరం నిర్వహి స్తామని శ్రీసాయి సేవాసమితి ఇనుగంటివారిపేట చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సత్యం లక్ష్మి తెలిపారు. రాజమహేంద్రవరానికి చెందిన గౌతమీ నేత్రా లయం వైద్య నిపుణులు సేవలందిస్తారన్నారు.

హెచ్‌ఐవీ – ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు



హెచ్‌ఐవీపై అవగాహన కల్పిస్తున్న కళాజాత బృందం

సీతానగరం: ప్రభుత్వ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో సీతానగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన సదస్సు నిర్వహిం చారు. జానపద కళాకారులు తమ ప్రదర్శన ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.చిట్టిబాబు మాట్లాడుతూ ప్రభుత్వం జానపద కళారూపాల ద్వారా ఇలాంటి ఆరోగ్య అవగాహన సదస్సులు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్ర మంలో వైస్ ప్రిన్సిపాల్ హరేరామ్ కృష్ణ, ఎన్ఎ స్ఎస్ పీవో డాక్టర్ ఎం.సుధామయి, సుబ్బా రావు, డాక్టర్ మాధవ్, వాణి, మీనాక్షి, మదీనా పాల్గొన్నారు.

నేటి నుంచి అంతర్జాతీయ సదస్సు



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న వీసీ ఆచార్య పద్మరాజు

రాజానగరం: ఆదికవి నన్నయ యూనివర్సిటీ పరి ధిలోని పశ్చిమ గోదావరి జిల్లా పెనుగొండ ఎస్‌వీకేపీ అండ్ డాక్టర్ కేఎస్ రాజు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళా శాలలో తెలుగు భాషా సాహిత్యాలపై రెండు రోజులు నిర్వహించే అంతర్జాతీయ సదస్సు మంగళవారం నుంచి ప్రారంభం కానుంది. ఆ కార్యక్రమం పోస్ట ర్లను వీసీ ఆచార్య కె.పద్మరాజు సోమవారం ఆవిష్క రించారు. సదస్సుకు యూనివర్సిటీ పరంగా పూర్తి సహకారం (సౌజన్యం) అందిస్తున్నామన్నారు. ఫ్రాన్స్, అమెరికా, ఆస్ట్రేలియా, జర్మనీ వంటి దేశా లకు చెందిన ప్రతినిధులతోపాటు బెనారస్, ఢిల్లీ, హైదరాబాద్, చెన్నై, మైసూర్ వంటి ఇతర రాష్ట్రాల ఆచార్యులు కూడా పాల్గొంటారన్నారు.

216 మందికి వైద్యసేవలు



రఘుదేవపురంలో వైద్యసేవలు అందిస్తున్న డాక్టర్ రాజు

సీతానగరం: మండలంలోని రఘుదేవపురం సచివాలయం –2లో సోమవారం నిర్వహించిన ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్ర మంలో సీతానగరం పీహెచ్‌సీ డాక్టర్ ఎస్.రాజు 216 మందికి వైద్యసేవలు అందించారు. అవసరమైన పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మంచంపై ఉన్న రోగుల ఇళ్లకు వెళ్లి వైద్యం చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ స్పందన, ఏఎన్ఎం రమణ, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

చిక్కని పాలకు చక్కని రేటు

పెదపూడి: జగనన్న పాల వెల్లువ ద్వారా పాడి రైతులు అందించే చిక్కని పాలకు చక్కని రేటు ఇప్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఈఓపీ ఆర్డీ ఎం.సత్యనారాయణరెడ్డి అన్నారు. సోమవారం కరకుదురులో జగనన్న పాల వెల్లువ కార్యక్రమంపై పాడి రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతుల కుటుంబాలను బలోపేతం చేయడానికి జగనన్న పాల వెల్లువ పథకం దోహదపడుతుందన్నారు. పాడి రైతులకు సముచితమైన పాల రేట్లు ఇప్పించ డానికి ప్రభుత్వం అమూల్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుందన్నారు. కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి సాయికృష్ణ, సర్పంచ్ వుండ్రు చం ద్రకళ, పశు వైద్యురాలు సోనియా, కామేశ్వరరావు, సచివాలయ కార్యదర్శి బి.ప్రసన్నకుమార్ తదిత రులు పాల్గొన్నారు.